# ప్రణయ తపస్సు

"నలభై సంవత్సరాల కిందటి కథ, అనుదినమూ, అనుక్షణమూ నేను మననం చేస్తూనే వున్నాను. కాని పైకి నేనయి చెప్పడం యిదే మొదటిసారి. మొదట నిన్ను చూసినప్పుడు దీనికోసం నువ్వింత పట్టు పడతావనుకోలేదు. పదిరోజులు తిప్పితే నివుగా నువ్వు విసిగి వెళ్ళిపో తావనుకొన్నాను. నీకింత పట్టు యెందుకూ?"

"నీకింత పట్టెందుకూ? అని అడుగుతున్నాను. సంసారం విడిచి నలభై యేళ్ళయినాయి. ఒక్క దినమేనా యీ సమాధిని విడిచి అవతలికి వెళ్ళలేదు. వెళ్ళవలసిన పనిలేదు. మీకు నాకు ఏమీ సంబంధంలేదు. ప్రపంచం యే మయిపోయినా సరే, ఈ బొందిలో గాలి వున్నంతకాలమూ యీ మండపమే నాకు గతి. మాలాంటి వాడి చరిత్ర వినాలని నీకెందుకు కోరిక కలిగిందీ? యిందులో యేమి చమత్కారం వుంటుందీ?యేమి కల్పనలు వుంటాయి?

నూత్నయౌవనంలో వున్నావు నువ్వు. కోరుకున్న పిల్లని పెళ్ళాడి సుఖంగా-అన్నట్టు కోరుకున్న పిల్ల యెలా వుండాలి; అంత దాకా వ్యవధి యేది? అయినా యీపాటికి నువ్వు యేదో వక విధంగా సంసారంలోకి ప్రవేశించే వుంటావు. కాస్తోకూస్తో సుఖం అనుభవిస్తూనే వుంటావు? నీకెందుకు చెప్పూ నా గొడవా?"

"ఈ నలభై సంవత్సరాల్లో యిక్కడి కనేకమంది వచ్చారు. అనేకమంది నాకు పళ్ళూ వణ్ణమూ తెచ్చి పెట్టేరు. అనేకమంది చూసి పోయేరు. యెవరూ నీ లాగా నా కథ చెప్పమని అడగలేదు. అడిగినా మీకెందుకూ? అంటే వూరుకుని వెళ్ళిపోయారుగాని నీలాగ పట్టుపట్టలేదు. వణ్ణం మానుకుని కూచోలేదు. మారం చెయ్యలేదు. నీకింత పట్టెందుకూ?"

"మీ సంగతి చెప్పండీ" అని వొక్క మాటలో అడిగేశావు నువ్వు. కాని చెప్పడం వస్తే నాకు యెన్ని మాటలు కావాలి? నిశ్చలంగా కూచున్నావు నువ్వు. పూర్వస్మృతి ఉబకడంచేత ప్రపంచకం అంతా తిరిగిపోతోంది నాకు. చఱ్ఱుమని కశాఘాతం తగిలినట్లుగా వుంది. అంగాలన్నీ వివశాలయి పోతున్నాయి. మాట సరిగా రావడం లేదు. ఈ నలభైయేళ్ళలోనూ లేని కొత్త అనుభవం కలుగుతోంది యివాళ"...................... ఆమె. ఏడవ కన్నారు అందరూను. "బతికేవు. భయంలేదు. ఆ అబ్బాయి నిన్ను రక్షించేడు" అని ఒక ముసలమ్మ నన్నుచూపింది. వెంటనే ఆ అమ్మాయి కళ్ళల్లో కన్నీళ్ళచాటున కృతజ్ఞత తొణుకులాడుతూ వుండగా నా కాళ్ళు పట్టుకుంది"

"నాకు దణ్ణాలు పెట్టక్కరలే"దన్నాను. "నేను తీయకపోతే యెవరో వకరు తీసి వుందురు. ఎవరూ చెయ్యలేని పని చెయ్యలేదు నేను. యిందులో యేం విశేషం వుందీ? కనక దణ్ణాలు అక్కరలేదన్నాను. ఆడాళ్ళు అందరూ ఆ పిల్ల పక్షం మాట్లాడేరు. "ఎంతమాట అన్నావు నాయనా? బతికించావు. యింకేం చెయ్యాలి? నువ్వు వురికీదాకా యెవరూ రాలేకపోయారు. కాళ్ళియ్యి తండ్రీ మొక్కుకుంటుంది" అన్నారు. సిగ్గయింది నాకు. చివరికి తప్పిందికాదు. వూరుకున్నాను. కన్నీళ్ళతో కాళ్ళు కడిగింది ఆ అమ్మాయి"

"ఇంతలో "యేదమ్మా నాసుబ్బా తల్లీ బతికి వున్నావా?" అంటూ వకావిడ వచ్చింది. అందరూ దారి యిచ్చారు. ఆవిడ ముసలిదీ పడుచుదీ కూడా కాదూ. ప్రథమదర్శనానికికే గండ్ర అని తోచింది. అంతా తప్పు కున్నారు. యువతి ఆవిణ్ణి కౌగిలించుకుంది. ఆవిడ ఆమెను కౌగిలించుకుంది. యిద్దరూ యేడ్చారు. కొంత సేపయిన తరువాత దగ్గర ఆడాళ్ళు నన్ను చూపించి జరిగింది చెప్పేరు. యువతి "ఆ మహారాజు రక్షించా"రంది. "నాయనా నీ మరవనంది ఆవిడ. నేను మాట్లాళ్ళేక పోయాను.

"కొంతసేపు వుండి యెవరిదారి వారు వెళ్ళిపోయారు. యువతీ అమె బంధువురాలూ కూడా వెళ్ళిపోయారు. నేనూ వెళ్ళిపోయాను."

## 2

"జరిగినదంతా మా అమ్మతో చెప్పేను. ఒక స్త్రీని రక్షించానని మా అమ్మ బ్రహ్మానందం పొందింది. ఆ పిల్లను చూసి వస్తానంది. "వారి యిల్లెక్కడ

చెప్పు, క్షణం వుండలే"నంది. గోదావరి దగ్గర రోజూ ఆ పిల్ల కనబడుతూనే వుండేది; కాని యిల్లెరగను. పోలికలు చెప్పేను. "అయ్యో, వాళ్ళ సుబ్బమ్మరా, రత్నంలాంటి మనిషి. మంచిపిల్లని కాపాడేవు. దేవుడు నిన్ను రక్షిస్తా"డని చెబుతూ బయలుదేరింది. మా అమ్మ. "ఎవళ్ళ సుబ్బమ్మా" అంటూ గుమ్మందాకావెళ్ళెను నేను"

"గుమ్మంలో భీమారావుగారు నుంచుని వున్నారు. ఎందుకు వచ్చావు చెప్పు అన్నారు. "చూస్తున్నావా నా కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి? యిది దుఃఖంగాదు. విచారం గాదు. ఒకానొక సంగతి నలభై యేళ్ళు దాగివుంది. నా మనస్సులో. అది యీ వేళ బైటికి తీస్తున్నావు నువ్వు. ఈ కన్నీళ్ళు ఇందుకు సాక్ష్యం. యిందుకు వుదాహరణ."

"నన్ను విడిచి పెట్టవూ? ఈబైరాగిని కళ్ళు మూసుకుని కాలం గడిపెయ్యనివ్వవూ? సరే, నీ దీక్ష అచలంగా వుంది. నీయీ పట్టుదలకి కారణం యేమిటో అది నీ మనస్సులోనే వుంచుకో. మఱి విను, అయితే యీ కథ వినడంచేత నీకు కలిగే ప్రయోజనం యేమీ లేదు. "లేకపోతే లేకపోయింది. చెప్పు" అంటే విను."

"నలభై యేళ్ళ కిందటి కథ. యివాళా నిన్నానా? ఈ నాలుగు పదుల సంవత్సరాల్లోనూ దేశం చాలా మారిపోయింది. అప్పటి రుచులు వేఱూ ఇప్పటి రుచులు వేఱూనూ? అప్పటి ధర్మాలు వేఱూ యిప్పటి ధర్మాలు వేఱూనూ. అప్పటి యువకుల సంకల్పాలు వేఱూ యిప్పటి వారి సంకల్పాలు వేఱూనూ. అప్పటికీ యిప్పటికీ యేతాం పట్టంత తేడా వుంది. అప్పటి కథలు అర్థం చేసుకోవాలంటే ముందు హృదయాన్ని అప్పటికాలంలో ప్రవేశపెట్టాలి. లేకపోతే విన్న లాభం లేదు."

## 3

"తూర్పున యింద్రధనుస్సులో నుంచి సూర్యకిరణాలు పరుగెత్తు తున్నాయి. పడమట కారుమబ్బులు కమ్ముతున్నాయి. గోదావరి జిలిబిలిధ్వనితో తాండవం చేస్తూవుంది. బిందెలు తోముకుంటూ ఆడవాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు. స్నానానికి వచ్చి వెళ్ళే మగవాళ్ళలో నేనే చివరివాణ్ణి. కత్తిరివాడ్డు యెక్కేను. రైలుపట్టాలు సమీపించాయి."

"అయ్యో, చచ్చిపోయింది పాపం" అని గోల వినిపించింది. వెనక్కి తిరిగి చూడగా దుర్దమప్రవాహంలో వక యువతి మునుగుతూ తేలుతూ చరమావస్థలో వుంది, ముందుకు కాళ్ళు ఆడేయికాదు. చెంబు కింద పడేశాను. మడుగు ధోవతి కూడా విసిరేశాను. ఊర్ధ్వ శ్వాసతో గోదావరిలో వురికేను".

"యువతికి స్మృతి లేదు. సూక్ష్మ పరీక్షకి అవకాశం కూడా లేదు. "ఏమయినా సరే" అని వొడ్డుకు చేర్చాను'.

"ఆడాళ్ళూ నలుగురూ చేరేరు. వకటే గోల, ఉచిత కృత్యాలు చేసి నేను కడుపులోని నీళ్ళు వెళ్ళకక్కించాను., కొంత సేపటికి శ్వాస వచ్చింది. శ్వాస వచ్చిన కాస్పేపటికి తెలివి వచ్చింది. అందర్నీ చూసి యేడవడం మొదలు పెట్టింది. కోర్టులో పెద్ద గుమస్తా, చాలా మంచివారు. నేను ఫస్టుఫారం చదివేటప్పుడు ఒక నెల జీతం కూడా యిచ్చారు. "ఏంసెల" వని యెదురుగా వెళ్ళేను నేను. "నాయనా! నా కూతుర్ని రక్షించావు. అమ్మా! మీ యిద్దరికోసమూ వచ్చాను. మీరిద్దరూ మా యింటికి రావా" లన్నారు. ఆయన నాతోటీ మా అమ్మతోటిని. అంతవరకూ మా అమ్మ ఆయన్ని చూడనేలేదు. యిద్దరమూ తెల్లబోయాము. అమ్మ "మీయింటికే వస్తున్నానండీ" అంది. తలుపు తాళం వేసి యిద్దరమూ ఆయన కూడా వెళ్ళేము.

"వీధి దాటితే సరి. ఆ వీధిలో వారిదొక్కరితే మేడ. మేం వెళ్ళేటప్పటికి ఆ పిల్ల మంచం మీద పడుకుని వుంది. తెల్లని పక్క మీద బంగారు సలాకలా వుంది. దగ్గిర వకావిడ కూచుంది కబుర్లు చెబుతూనూ. మమ్మల్ని చూసి లేచి కూచుంది ఆ పిల్ల. మా అమ్మ వెళ్ళి పక్కలో కూచుంది. "అమ్మమ్మగారూ, మామయ్యగారి మూలాన్న బతికే"ననినా పిల్ల మా అమ్మ మీదికి వాలి యేడుస్తూంది. నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. భీమారావుగారు కూచోమన్నారు నన్ను. ఇక యేమీ తోచలేదు. అలాగే నుంచుని వుండగా పంతులుగారు కుర్చీతెచ్చివేశారు. కూచునీదాకా పట్టుపట్టేరు. తప్పింది కాదు నాకు"

"అప్పుడు యింట్లోనుంచి గోదావరి దగ్గర చూసిన ఆవిడ వచ్చింది. "మీ అబ్బాయి మాసుబ్బుని బతికించా"డంది మా అమ్మతో. ఇద్దరూ కొంతసేపు మాట్లాడుకున్నారు. సుబ్బమ్మగూడా మధ్య మధ్య నాకేసి చూస్తూ మాట్లాడింది. భీమారావుగారు నన్ను చాలా చాలా పొగిడి ఆ వేళ మమ్మల్ని ఇద్దర్నీ అక్కడే భోజనానికి వుండమన్నారు. పట్టు పట్టేరు. "అలాగే వుంటాము

నాయనా" అంది మా అమ్మ. వుంటేనే బాగుంటుందనుకుంటూ మా అమ్మ అంగీకరిస్తుందో లేదో అని కంగారుపడ్డాను నేను"

"మా భోజనాలయేయి. మా అమ్మా, ఆవిడా- ఆవిడపేరు నరసమ్మట. ఇద్దరూ కూచున్నారు. సుబ్బి మంచంమీద పడుకునే వుంది. నేను కుర్చీమీద కూచున్నాను. భీమారావుగారు ఇంట్లోకి వెళ్ళి తమలపాకులూ చెక్కలూ తక్కిన సామాగ్రీ తెచ్చారు. "అలవాటు లేదంటూనే తాంబూలం వేసుకున్నా నేను. తాంబూలాలయేక, యాభైరూపాలనోటు తెచ్చి నాకివ్వబోయారాయన. "ఇదేమి" టన్నాను. "చెబుతాను పుచ్చుకోం" దన్నారు ఆయన. వాగ్వాదం జరిగింది. "నేను రాతిబొమ్మని కాదు. మనిషి చెయ్యవలసిన పని చేశాను. దీనికోనం బహుమతీ అక్కర్లేదు. క్షమించం''దన్నాను. మాట్లాళ్ళేకపోయారాయన. గెలిచాననుకుంటున్నాను నేను. సుబ్బి నింపాదిగా లేచి దగ్గరకి వచ్చింది."

"ఏం చెప్పను? సుబ్బి యెందుకు వచ్చిందీ? యేమీ తెలిసిందికాదు. తెల్లపోయివున్నాను నేను. "తూలిపోడిపోతావు తల్లీ'' అని ఆయన పట్టుకున్నారామెను. సిసింద్రీలాగ దగ్గిరికి వచ్చి తన వేలి వుంగరం తీసి నా వేలికి తొడిగింది సుబ్బి. వొళ్ళు తెలిసింది కాదు నాకు. "మాట్లాడకండి. వుంగరం తీశారంటే నేను వప్పుకోను. అది పుచ్చుకోవడం మీ కిష్టం లేకపోతే నన్ను తీసుకెళ్ళి గోదావరిలో పడెయ్యండీ" అంది సుబ్బి. "ఇక మాట్లాడకండి" అన్నారు పంతులుగారు. నాకు మాట రావడం లేదు. ఏమి జరుగుతుందో కూడా తెలవలేదు"

"ఇలా వుండగా మా అమ్మ వచ్చింది. నిశితకటాక్షాలిని చుఱుకు చుఱుకున విసురుతూ సుబ్బి "చూశారా అమ్మ మ్మగారూ మామయ్యగారినీ?" అంది. "ఏం చేశాడమ్మా?" అంది మా అమ్మ. పంతులుగారు జరిగిందంతా చెప్పేరు. "ఈ మాత్రం భాగ్యానికి బహుమతీ యెందుకు మనుమరాలా?" అని మా అమ్మ అనగా" "మీరుగూడా అలా అనకండీ- అమ్మమ్మగారూ" అంది సుబ్బి.

ఇంతట్లో నరసమ్మగారు వచ్చింది. సంగతంతా పసికట్టే వచ్చింది ఆవిడ. మొగం ధుమధుమలాడుతూ వుంది. "మీనాన్న యాభైరూపాయలివ్వబోతూ

వుంటే నువ్వు వుంగరం ఇవ్వడం యెందుకే?" అంది ఆవిడ. ఎవరూ మాట్లాళ్ళేదు. వక నిమిషం చూసింది. రెండో నిమిషంలో వంటింటిలోకి పోయింది ఆవిడ"

"సరే, అవతారం తెలిసిందా? సుబ్బూ, పంతులుగారూ నా కేసి చూశారు. సుబ్బు చిన్నపోయింది. "అబ్బాయీ యెప్పు డేనా వస్తువుండండి మీ అమ్మా నువ్వూను. మరిచిపోకండి మమ్మల్ని" అన్నారాయన. సరే "ఇక వెళ్ళం" దన్న మాటకాదూ అదీ? మా అమ్మ ముందుదారి తీసింది. వెనక్కాల నేను బయలుదేరాను. గుమ్మందాకా సాగనంపి కనపడ్డంత సేపూ మమ్మల్ని చూసింది సుబ్బు. పంతులుగారు మాతోగూడానే వచ్చి కచ్చేరీకి వెళ్ళిపోయారు"

## 4

"అన్నట్లు చెప్పడం మరిచిపోయాను. సుబ్బు వితంతువు. పద్దెనిమిదేళ్ళ నిండు యౌవనంలో వుంది. తారుణ్య లావణ్యమూ, పొంగిపోతూ వున్నా పైగా దబ్బపండులాంటి పచ్చని శరీరము, గుండ్రని మొగమూ, విశాలమైన కళ్ళూ అందాన్ని పెంపు చేశాయి. బొట్టూ, మెళ్ళో మంగళసూత్రమూ తప్ప తక్కిన నగలన్నీ వున్నాయి, తరుచు తెల్లకోకలు కడుతుంది. (సైను కడుతుంది) సిఖ వేసుకుంటుంది. అప్పుడప్పుడు తమలపాకులు వేసుకుని చూచినట్టూ గూడా జ్ఞాపకం.

"పద్ధానుగోయేట సుబ్బుకి వైధవ్యం వచ్చిందట. భర్త మొగం యెరగనందుకు నరసమ్మే కారణం. నిజం నరసమ్మలాంటి వ్యక్తి రాక్షసజాతిలో తప్ప యెక్కడా వుండదు. యిరవయ్యవ యేట వితంతువై యింట్లో చేరింది నరసమ్మ. బిడ్డలు లేరు. బతికున్న నాలుగురోజులూ యేడవని రోజు లేదట. మొగుడు నిజంగా చచ్చే సుఖపడ్డా డాయన"

"నరసమ్మకి సంతానం లేదు. భీమారావుపంతులుకి భార్యలేదు. సుబ్బు అమ్మని సుబ్బు పుట్టినప్పుడు పెద్దపురుట్లోనూ నెలపురుట్లోనూ నానాబాధలు పెట్టి నరసమ్మే చంపిందంటారు ఇరుగూ పొరుగునూ. సుబ్బు అలాంటి రాక్షసి పెంపకంలో పెరగటం నిజమే; గాని హిరణ్యక్షుడి యింట్లో ప్రహ్లాదుడిలా పెరిగిందట".

"పదమూడేళ్ళు వెడతాయనగా రజస్వల అయిందట సుబ్బి. సమర్తగువు తగినంత పంపేరు కాదట అత్తారు. అత్తారంటే మొగుడే యింటికి పెద్దట. నరసమ్మ పగబట్టింది సుబ్బి మొగుడిమీద. కార్యంమాట తలపెట్టనిచ్చింది కాదు పంతుల్ని. అత్తారు కబురంపితే జవాబులేదు. సంవత్సరం వెడుతుందనగాదాకా చూసి మొగుడే వచ్చాడుట తగువు పెట్టడానికి. మాటామాటా పెరిగిందట. మూడు రోజులు సకలహంగామూ జరిగిందట. పెళ్ళాంమీద నిరాశ చేసుకుని వెళ్ళిపోయాడతను. వెళ్ళిన రెండురోజులకి ప్రాణాలమీద కూడా నిరాశ చేసుకోవలసి వచ్చింది అతనికి"

"యింత జరిగినా నరసమ్మకి అడ్డుచెప్పలేకపోయీవాడుట పంతులు. యిప్పుడిప్పుడు యెదురుకుంటున్నాడట. బతికి వున్నంతకాలమూ అనుభవించడానికి నరసమ్మకి మామగారు చచ్చిపోతే వెయ్యిరూపాయలు వచ్చే ఆస్తి వస్తుందని ఆశగా వుండేదిట పంతులికి. చస్తూ చస్తూ ఆ మామగారు దత్తుణ్ణి పెంచుకుని నరసమ్మకి యెనభైరూపాయలు మనోవృత్తి యేర్పరిచాడుట. వెయ్యిరూపాయలు వచ్చే ఆస్తిపరురాలనుకున్న నరసమ్మ గతి యిలా కడుక్కుపోయాక పంతులు నిర్లక్ష్యం మొదలుపెట్టేడు. ఇది అయీ లోపుగానే తగలవలసిన దెబ్బలన్నీ తగిలేయి ఆయనికి"

"చెప్పవచ్చిందేమిటంటే? నరసమ్మతో బాటు సుబ్బమ్మకూడా యిల్లు పట్టింది. నరసమ్మకి మనోవృత్తేనా వుంది సుబ్బికి అదీలేదూ. చదువున్నమ్మి యిచ్చాడు సుబ్బి తండ్రి"

"సుబ్బి తరుచు మా యింటికి రావడమూ, వాళ్ళ యింటికి మా అమ్మని తీసుకుని వెళ్ళడమూ మొదలుపెట్టింది. మా యింట్లో వున్నంతసేపూ "మామయ్యగారూ" అంటూ చనువు అయినాక తుదకి "మామయ్యా" అంటూ నన్ను పట్టుకుని వదిలీదికాదు"

"ఒకనాడు అమ్మమ్మగారూ, మామయ్యకి యింకా పెళ్ళి చెయ్యరుటండీ?" అంది మా అమ్మని. "బీదవాడికి పెళ్ళి యేలా అవుతూందమ్మా? అయినా పాతిక యేళ్ళైనా నిండలేదు మా నాయనకి. ప్లీడరు దగ్గిర గుమాస్తా పని చేసి నెలకి పదిరాళ్ళు తెస్తూ వున్నాడు. సంపాదన పెరిగితేకాని పెళ్ళొద్దుట మామయ్య" అంది మా అమ్మ. "నిజమేనా

మామయ్యా?" అంది నన్ను సుబ్బు. "అబద్ధం. నేను చిన్న పిల్లల్ని పెళ్ళాడను. మంచి వితంతువు దొరికితే పెళ్ళాడతా" నన్నాను నేను. సుబ్బు వేళాకోళం చేసింది"

"మంచి వితంతువు దొరికితే పెళ్ళాడుతా నన్నాను. నిజమే; కాని నా కెప్పుడూ ఆ వుద్దేశం లేదు. యేదో యాదాలాభంగా అలా వచ్చేసింది మాట. మా అమ్మ నవ్వింది అది విని. "వీరేశలింగంగార్ని ఆశ్రయిస్తే అనేకమంది మంచి వితంతువు" లంది సుబ్బు. "నేను గూడా చూసి పెడతా నుందు" అందికూడానూ, "పోనీ నువ్వు పెళ్ళాడరాదూ?" అంది మా అమ్మ నవ్వుతూనూ,. "నన్ను పెళ్ళాడతావా మామా" అంది సుబ్బు. "తయా"రన్నాను నేను. ఏం తోచిందో యేమిటో సుబ్బుకి. క్షణం వుండలేదు యింక. చరచర వెళ్ళిపోయింది. కోపం వచ్చిందనుకున్నాను నేను. మా అమ్మ కూడా జడిసింది."

"యేం కొంపములుగుతుందో" అని మా అమ్మ వెనక్కాలే వెళ్ళింది. తల కట్టుకు పడుకుందిట వెళ్ళే సుబ్బు. పక్కలోకూచుని మా అమ్మ వోదార్చిందట. "నా కొడుకు వెఱ్ఱివాడూ, ఏమీ అనుకోకు" అని బతిమాలిందట. "కోపం మాని మా యింటికి వస్తూ వుండకపోతే నన్ను చంపుకు తిన్నట్టే" అందిట. "నా కొడుకు చేత తప్పు చేసినందుకు నీ కాళ్ళు పట్టిస్తా" నందిట. సుబ్బు జవాబు చెప్పలేదు."

"యిదేదో తేలీదాకా నాకు నిద్రపట్ట"దని మా అమ్మ మర్నాడు వెళ్ళింది,మూడోనాడుగూడా వెళ్ళింది. నేను నిద్రాహారాలు లేక నీరసించిపోయాను. "అప్పుడలా అనడం యేమిటి. ఇప్పుడిలా అనడం ఏమిటి?" అని నాలో నేను తహతహ నిజంగా మతిపోయింది నాకు"

"మూడోనాడు" "మర్మం విడిచి మాటాడితేగాని వణ్ణం తిన్నం"దిట మా అమ్మ. "అయితే మామయ్యని వోమారు తీసుకురా" అందిట మొదట సుబ్బు. తరువాత యేం తోచిందో "నేనే అక్కడికి వస్తా" నందిట. వుయ్యాల మంచంలో నీరస మొగం వేసుకుని నేను కూచుని వున్నాను. మా అమ్మా, సుబ్బూ వచ్చేరు. సుబ్బు ఎదురుగా నుంచొని వుంది. యేం చెబుతావో చెప్పు" అంది మా అమ్మ. సిగ్గుపడి తలవంచుకుంది సుబ్బు. అది చూసి మా అమ్మ

అవతలికి వెళ్ళిపోయింది. ప్రాణాలు వున్నాయి నాకు. వాళ్ళు పరవశంపోయింది, వుండివుండీ చురచుర చూసి "మొన్న మీ అమ్మ యేమందో జ్ఞాపకం వుందా?" అంది సుబ్బు. నీకే ఆమె వద్ద యెక్కువ చనువు మూలాన్ని అలా అంది మా అమ్మ. అది చాలా తప్పు. యించుమించు యింకెప్పుడూ అలాంటి మాటనము" అని నేను మోకరించాను. సుబ్బు తప్పుకుని "అమ్మమ్మా" అని పిలిచింది. మా అమ్మ వచ్చి నుంచుంది. సుబ్బు మాట్లాళ్లేదు. సంగతి గ్రహించి నేను వీధిలోకి వెళ్ళేను. వెంటనే నుంచున్న పళముగా అమ్మమీద వాలిందిట సుబ్బు" నన్ను మామయ్యకి పెళ్ళి చెయ్యి" అందిట తలవంచుకునీ"

"నిర్ఘాంతపడిపోయిందిట మా అమ్మ ఆ మాట వినీ. "అబ్బాయీ" అని పిలవగా నేను లోపలికి వెళ్ళాను. మా అమ్మ సంగతంతా చెప్పింది. మా అమ్మా నేను వక్క క్షణం మాట్టాళ్ళేకపోయాము. "నా కొడుకు నా మాట కద్దు చెప్పడు. అలాగే నిన్ను పెళ్ళి చేస్తాను వాడికి" అంది మా అమ్మ. "నేను నిన్ను తప్పకుండా పెళ్ళాడుతా" నన్నాను నేను"

"మర్నాడు నరసమ్మ ధవిళేశ్వరం వెళ్ళింది చుట్టాల ఇంటికి. పంతులు బజారుకి వెళ్ళాడు. నాలుగన్నరదాకా మా అమ్మా సుబ్బూ మాట్లాడుకున్నారు. ఆదివారం కనుక నేను యింట్లో రాసుకుంటున్నాను. అంతట్లో మా అమ్మ వచ్చి "నిన్ను సుబ్బు రమ్మంటోం"దంది. "యింట్లో యెవరూ లే"రని కూడా చెప్పింది.

"వెళ్ళి బల్లదగ్గర నుంచున్నాను నేను. సుబ్బు కళ్ళుమూసుకుని నా మీదికి వాలింది. చేతులు చాపిపట్టుకున్నాను నేను". "నీ కోసం నేను సిగ్గులేనిదాన్నయి పోయాను. బహుశా మానాన్న ఇష్టపడవచ్చు. మా అత్తని లక్ష్యపెట్టను నేను. తొరగా పెళ్ళి ప్రయత్నం చెయ్యి" అంది సుబ్బు. "సరే" అన్నాను నేను. మందుసంగతి మాట్లాడుకుంటున్నాము. ఈ లోపున యెప్పుడు వచ్చిందో నరసమ్మ వచ్చింది. వీధి తలుపూ తెరిచేవుంది. మాకాజ్ఞానమే లేదు. మేం ఆవిణ్ణి చూడలేదు; గాని మమ్మల్ని ఆవిడచూసింది. వెంటనే ఆవిడ రాక్షసబుద్ధికి వుద్రేకం కలిగింది కాబోలు. చప్పుడు కాకుండా వచ్చి రోకటిపోన్నుతో వక్కపోటు పొడిచింది నరసమ్మ. నా కోసం వుద్దేశింపబడ్డ

ఆపోటు సుబ్బు గుండెలికి తగిలింది. ప్రాణాలు జిల్లార్చుకుపోయాయి సుబ్బుకి. కెవ్వున కేకవేసి పడిపోయింది నాసుబ్బు".

"యువకుడా, యేం చెప్పనూ" ప్రాణాలు యెగించిపోయాయి నాకు. నా జీవలత మాట లేక రక్తం కక్కుతూ నేలమీదికి దిగజారి వుంది. తలతిరిగిపోయింది నాకు. వొళ్ళు మండిపోయింది. మొగం పైకెత్తి చూశాటప్పటికి మళ్ళీ రోకలి విసరపోతోంది నరసమ్మ"

"వచ్చే రోకల్ని కుడిచేత్తో పట్టుకున్నాను నేను. నరసమ్మ రోకలి వదిలిందికాదు. నాయెడం చేతిలో సుబ్బు వేళ్ళాడుతోంది. నరసమ్మా నేనూ రోకలికోసం లాగులాడేము. ఆ రాక్షసి తిట్లు మొదలుపెట్టింది. "నిన్ను కూడా చంపితేకాని నేను నరసమ్మని కాదు. బ్రాహ్మణ ఆడదాన్ని కాను" అంటూండగా భీమారావుపంతులుగారు వచ్చారు. ముందు రోకలి లాక్కున్నారాయన. "అతన్ని చంపడం యెందుకూ? అసలు గొడవ ఏమిటీ? ఈ రక్తం- యెవరీ పడిపోయింది? సుబ్బే?- ఏమిటిది? ఏం చేశావూ?" అని కంగారుతో అడిగే రాయన. "ఇంటికి వచ్చి ఇంత పని చేస్తాడా? తలకాయ చితకపొడుస్తాను వుండు పీనుగా. నీ కోసం విసిరిన రోకటిపోటు సుబ్బుకి తగిలింది" అంది నరసమ్మ బుసకొడుతూనూ. ఇంతలో మా అమ్మ వచ్చింది. ఏడుపు వచ్చింది నాకు. నుంచోలేకపోయాను నేను. పంతులుగారు కళ్ళు తిరిగి కూలబడ్డారు. ఈ అవకాశంలో నరసమ్మ మళ్ళీ రోకలి తియ్యగా తెల్లపోతూ వున్న మా అమ్మ వెళ్ళి రోకలి పట్టుకుంది. ఇద్దరూ పెనుగులాడుతూ వుండగా పంతులుగారు లేచి వెళ్ళి నరసమ్మని రెండు గుంజులు గుంజి రోకలి లాక్కుని వీధిలోకి పారేశారు"

"ఈ అల్లరంతా విని యిరుగూ పొరుగూ కొందఱు వచ్చారు. అందరూ జరిగింది తెలియక ఆ దృశ్యాన్ని చూసి భయభ్రాంతులై "ఏమిటేమి"టని అడగటం మొదలుపెట్టేరు. పంతులుగారు కూడా అడిగారు. మా అమ్మగూడా అడిగింది.

"దుఃఖం పొంగిపోయింది నాకు. అలాంటి కష్టాలు నువ్వేందుకు అనుభవించావు? తలుచుకుంటే అదంతా కళ్ళకి కట్టినట్టువుతోంది నాకు. నలభై ఏళ్ళ సాధనవల్ల నిశ్చలం అయిన నామనస్సుగూడా బేజారైపోతోంది

ఇప్పుడు. రామరామా యెంత అమానుషకృత్యమూ అదీ? యెంత బీభత్సదృశ్యమూ? ఎంత గర్భనిర్భేదకమూ?"

"నిజం చెబుతున్నాను. సుబ్బు మొగం చూశాటప్పటికి స్మృతి పోయింది నాకు. సుబ్బుమీద పడిపోయాను నేను. అంతా సేద తేర్చారు నన్ను. జరిగినదంతా చెప్పేను నేను. అంతా విని పంతులుగారు దుఃఖం పట్టలేక "తల్లీ, నీ అభిప్రాయం నాకు సూచన చేస్తే నీ కోరిక నేను తీర్చకపోదునా?" అని ఏడిచారు. మా అమ్మ గోల పట్టలేకపోయారు"

"అలాంటప్పుడు "హోత్తుహూ" అంటూ పోలీసువాళ్ళు వచ్చారు. పంతులుగారే జరిగిందంతా చెప్పేశారు. వెంటనే పోలీసులు నరసమ్మని పట్టుకుని అరదండాలు వేశారు. సుబ్బుని బండెక్కించి ఆసుపత్రికి బయలుదేరారు"

"కూడా అందరమూ వెళ్ళేము. అయ్యో! యెంత కష్టమూ? యెంత రాతి గుండెవాణ్ణి నేనూ? నా సుబ్బు నా చేతుల్లో చచ్చిపోవడం చూసిందే కాకుండా ఇన్నాళ్లయినాకగూడా నా నోటితో కవీశ్వరుడులాగ చిలువలూ పలవలూ పెట్టి చెబుతున్నాను గదా నీకు? యెంత సిగ్గులేదూ నాకూ?"

"నిజమే, సిగ్గులేనివాణ్ణీ హృదయంలేనివాణ్ణీ కాకపోతే ఇన్నాళ్ళూ ఏలాబతికివుందునూ నేనూ?- అయినా, ఇప్పుడేమనుకుంటే ఏం లాభమా? నా సుబ్బు నన్ను విడిచిపోయింది. వూరికే పోలేదు. నన్ను యెందుకట్టెని చేసి తాను పవ్వుల రథం యెక్కి పోయింది"

"పరీక్ష అయిన తరువాత అధికారి దహనానికి సెలవిచ్చాడు. పంతులుగారి అనుమతితో- వారు చాలా సరసులు. అలా అయిపోయిన సుబ్బు నా సొత్తు అయిపోయిందన్నారువారు. "దైవసాక్షిగా సుబ్బు నీ అర్థాంగి" అంది మాఅమ్మ. ఇంకేం చెప్పనూ? ఈ ఇనుపచేతులతో నేను నిప్పు పెట్టేను"

"సర్కారు నరసమ్మకి వురిశిక్ష విధించారు. భీమారావుపంతులుగారు సుబ్బుకి ఈ సమాధి కట్టించి తక్కిన ఆస్తి అంతా వితంతు శరణాలయానికిచ్చి వేసి కాశీ వెళ్ళిపోయారు. నేను ఈ సమాధి నాశ్రయించాను"

"యువకుడా, నువ్వు చెప్పూ, అలాంటి నా సుబ్బు పోయాక ప్రపంచకంలో నాకింకేమివుందీ? అసలు బతికి వుండడమే అస్వాభావికం.

అయితే విధి అలా రాసినప్పుడు ఏంచెయ్యనూ?"

"నేను ఈ సమాధి నాశ్రయించాను. మా అమ్మ నా మనస్సు తిప్పడానికి చాలా ప్రయత్నించింది. కాని లాభం లేకపోగా తానుకూడా ఇక్కడే మకాం వేసింది. వంటాలేదు పెంటాలేదు. యిద్దరికీ ఆహారంలేదు. నా సుబ్బు లేకపోయాక నాకు ఆహారం యెందుకూ? నేనిలా అయిపోయాక మా అమ్మకి మాత్రం ఆహారం యెందుకూ? ఇద్దరికీ పోలేదూ ఆ ప్రయత్నంమీదికి బుద్ధి. గోదావరినిండా నీళ్ళు వున్నాయి. ప్రపంచకం అంతటా అణ్వణుభాగానికిగూడా గాలివుంది. కోరిక చచ్చిపోతే నీళ్ళూ, గాలికంటే ఆహారం ఏం వుందీ?"

"నెల్లాళ్ళదాకా పట్టం అంతా ఇక్కడే వుంది. సంవత్సరం దాకా ఆ సమ్మర్ధం తగ్గలేదు. ఇప్పటికి యెవరో వచ్చి చూసిపోతూనే వుంటారు. పళ్ళు తెచ్చే వాళ్ళు కొందఱూ- వణ్ణం తెచ్చేవాళ్ళు కొందరూ- ఏం చెప్పనూ? కొత్తలో అనేకమంది వికలాంగులు బతికేరు ఇక్కడ"

"రెండు సంవత్సరాలుండి మా అమ్మ కోడలి దగ్గరికి వెళ్ళిపోయింది- అదిగో ఆ సమాధి ఆవిడిదే. అదీ ఇదీ నాకు ఆధారాలు. అదీ ఇదీగూడా వకదానికొకటి తీసిపోని ప్రేమ నిలయాలు"

"నలభై ఏళ్ళనుంచి యీ మండపం మీద కూచుని ప్రణయతపస్సూ, ఆ మండపం మీద కూచుని మాతృజపమూ చేస్తూన్నాను"

"భౌతికసుఖాల్లో దొప్పదోగుతూ వున్న పడుచువాడా, వాదోపవాదాల్లో మునిగితేలుతూ వున్న రసపిపాసీ, తథ్యమిథ్యావిభేదం యెరగని లఘు హృదయుఁడా, ఇలాంటి అప్రాకృతజీవితం నీకేమి రుచిస్తుందీ? ఇది వినడానికి పట్టుపట్టి ఏమి బాముకున్నావూ?"

"ఆసమాధిమీద కూచుని మా అమ్మ అడ్డాల్లో శైశవసుఖం అనుభవిస్తున్నాను నేను. ఈ సమాధిమీద కూచుని నాసుబ్బు కౌగిలింతలో పారవశ్యం పొందుతూవున్నాను. నాకు కష్టంలేదు. దుఃఖంలేదు. ఈ ప్రపంచకంలో మరేమీలేని నాకు మరేమి వుంటుంది?" ♦